TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అక్షరనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 7 | బుధవారం 29 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



తెలంగాణలో పెట్రోల్, డీజిల్

## కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు.

వార్త 2లో

మా ఫోన్‌లను హ్యాక్ చేస్తున్నారు..

# ఎవరినీ వదలం

- రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయింది
- బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా
- 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం'
- ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు
- నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారు
- మాజీ మంత్రి హరీశ్ రావు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్కత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు.

వార్త 2లో



## 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు.

2

## పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో కేసీఆర్‌కు తెలియడం లేదు: ఎంపీ మల్లు రవి

హైదరాబాద్,

: బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి మరోసారి మండిపడ్డారు. మంగళవారం




హైదరాబాద్‌లో మల్లు రవి విలేకర్లతో మాట్లాడుతూ.. ఫాం హౌస్‌లో ఉండే కేసీఆర్‌కు పార్లమెంట్‌లో ఏం జరుగుతుందో తెలియనట్లు ఉందన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌కు ఆయన హితవు పలికారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పాలని తాము వెంటనే పార్లమెంట్‌లో డిమాండ్ చేశామని ఈ సందర్భంగా మల్లు రవి గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన సూచించారు.

## సిక్కింలో ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని మోదీ..



భారత ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్ టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు.అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు.

2



## కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్: ఆది శ్రీనివాస్

పేజీ 2లో



2

## మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి

## విఘాతం: బీవీ రాఘవులు





2

## సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయి: కిషన్ రెడ్డి

హైదరాబాద్:

చర్లపల్లి రైల్వే స్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆరోపించారు. ఎఫ్ సిఐ గోదాం నుంచి స్టేషన్ వరకు రోడ్డు విస్తరించాలని అన్నారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ దగ్గర పార్కింగ్ కోసం భూమిని కోరారు. రైల్వేస్టేషన్ల వద్ద రోడ్ల విస్తరణపై సిఎం రేవంత్ రెడ్డికు కిషన్ రెడ్డి లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను కేంద్రం కొత్తగా అభివృద్ధి చేస్తోందని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద రోడ్లు ఇరుకుగా ఉన్నాయని తెలియజేశారు. పార్కింగ్ కోసం స్టేషన్ వద్ద సుమారు 5 ఎకరాల భూమి అవసరమని, నీటి కనెక్షన్ కోసం డబ్బులు ఇచ్చినా పని ఇంకా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. ఆల్ఫా హోటల్ నుంచి బస్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆదేశాలు ఇచ్చినా.. రోడ్డు విస్తరణ పనులు ఇంకా మొదలు కాలేదని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.



# మా ఫోన్‌లను హ్యాక్ చేస్తున్నారు.. ఎవరినీ వదలం

**రేవంత్ మూర్ఖత్వం.. హిట్లర్‌ను మించిపోయింది**


**బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా**

**'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం'**

**ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు**

**నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారు**

**మాజీ మంత్రి హరీశ్ రావు**



సంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ మూర్కత్వం.. హిట్లర్‌ను మించిపోయిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌పై దాడి కేసులో జైల్లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నే క్రిశాంక్‌ను హరీశ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది ఐపీఎస్‌లు తమ ఫోన్‌లను.. ఇంటి ముందున్న సిసి కెమెరాలను హ్యాక్ చేస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు నుంచి హ్యాకర్లను తీసుకొచ్చి తమపై నిఘా పెడుతున్నారన్నారు. 'అలాంటి అధికారులు జాగ్రత్త.. మీరు రిటైర్డ్ అయినా మిమ్మల్ని వదలం' అని హెచ్చరించారు. మన్నే క్రిశాంక్‌తో పాటు ఏడుగురిపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ అక్రమ కేసులు పెడుతోందని ఆరోపించారు. రైతులు, రాష్ట్ర ప్రజల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ఎవరు మాట్లాడితే వాళ్లపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై అక్రమ పోస్టులు పెడుతున్నారని పోలీసులకు క్రిశాంక్ ఫిర్యాదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ వాళ్లపై కేసులు పెట్టాల్సింది పోయి ఫిర్యాదు చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు పెట్టారని మండిపడ్డారు. నాన్ బెయిలబుల్ కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. బెయిల్ ఇవ్వాల్సిన కేసును పాత కేసులు చూపెట్టి జైల్లో వేశారని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నిస్తే కేసు పెడతారా అని మాజీ మంత్రి హరీశ్ రావు నిలదీశారు.

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నారు. పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టినప్పటికీ, రోజువారీ అమ్మకాల కంటే ఎక్కువగా అమ్మకాలు జరుగుతున్నట్లు మానిటరింగ్‌లో తెలుస్తోందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.బెంగాల్ ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయన్న భయంతో ప్రజలు అధిక మొత్తంలో ఇంధనం కొనుగోలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గత వారం ఇండస్ట్రియల్ డీజిల్ ధరలు పెరగడంతో నష్టాలను తగ్గించుకోవడానికి వ్యాపారులు, వినియోగదారులు డీజిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. ఈ సమస్య ఈరోజు రాత్రి వరకు పూర్తిగా పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఏపీ సరిహద్దు జిల్లాల్లో పరిస్థితిని నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను 42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సోమవారం లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేక వైఖరిని మార్చుకుని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్ధానం ప్రకారం 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. పభుత్వం బీసీలను అణచివేసేందుకు ప్రయత్నించినప్పటికీ పంచాయతీ ఎన్నికలలో 53శాతం, మున్సిపల్‌లో 68 శాతం బీసీలు గెలిచి సత్తా చాటారని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు లో ఉన్న స్టేను ఎత్తివేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎంను ఆయన కోరారు.

## మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరపున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ మంజూరు అవడంతో రేపు(ఏప్రిల్ 29) చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, ఫైర్ ఆర్మ్ స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

## సిక్కింలో ఫుట్‌బాల్ ఆడిన ప్రధాని మోదీ..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

భారత ప్రధాని నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు.అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ



ఇచ్చింది' అని మోదీ పేర్కొన్నారు కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు . సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.



## కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ సీఎం కేసీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణకు కర్కోటకుడు, హిట్లర్ అంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ బయటకే రావడం లేదని.. ఆయన సభకు రాకున్నా అసెంబ్లీ నడుస్తోందని తెలిపారు. అనర్హత వేటు పడకుండా ఉండేందుకే కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారని అన్నారు. కవిత పార్టీకి తెలంగాణలో స్పేస్ లేదన్నారు. అన్న మీద, తండ్రి మీద కోపం తోనే కవిత పార్టీ పెట్టారని విమర్శించారు. కవిత ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు.కవిత చెప్పే నిజాలను కేసీఆర్ ఒప్పుకున్నారని.. ఆమె చెప్పేవి నిజాలు కాబట్టే బీఆర్ఎస్ నేతలు సైలెంట్ అయ్యారని తెలిపారు. పదేండ్ల పాపపు పాలనలో తాను భాగమని కవిత ఒప్పుకున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏ మొహం పెట్టుకుని వరంగల్లో సభ పెడతారని ప్రశ్నించారు. వరంగల్ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రుణమాఫీ చేయలేకపోయామని రైతులకు కేసీఆర్ చెప్పాలన్నారు. రుణమాఫీ చేస్తున్నామని తెలిసే బీఆర్ఎస్ సభలు పెడుతోందంటూ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.

## అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం: బీవీ రాఘవులు

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ముప్పు ఉందని సీపీఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. మంగళవారం నల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతం అనే అంశంపై టీఎస్ యూటీఎఫ్, సీఐటీయూ, పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నల్లగొండ ఆధ్వర్యంలో పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుడిని అరెస్టు చేసి నిర్బంధించారన్నారు. ఇరాన్, వెనిజులా దేశాలలో ఉన్న చమురు నిల్వలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారన్నారు. భారతదేశ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంప్ ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ సూచించిన దగ్గర వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో విశ్వ గురువుగా చెప్పుకునే మోడీ విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు. ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితులు తారుమారు అవుతున్నాయని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.

## ఇక్కడికి రాగానే మనసు ఎంతో ఉల్లాసంగా మారింది: మోడీ

సిక్కిం: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత తూర్పు ప్రాంత స్వర్గం సిక్కిం అని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. బెంగాల్ వాడి వేడి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇక్కడికి వచ్చాను అని అన్నారు. ఈ సందర్భంగా సిక్కింలో మోడీ మీడియాతో మాట్లాడారు. ఇక్కడికి రాగానే మనసు ఎంతో ఉల్లాసంగా మారిపోయిందని, ప్రకృతి ప్రేమికులు సిక్కిం అందాలు చూడకుంటే ఏమీ చూడనట్టేనని తెలియజేశారు. ఆర్కిట్ మ్యూజియం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. ప్రకృతి, సంస్కృతి కలగలిసిన ప్రాంతం సిక్కిం అని దేశవ్యాప్తంగా జనఔషదీ స్టోర్స్ ఏర్పాటు చేశామని మోడీ పేర్కొన్నారు.

## వైజాగ్ లో జి అంటే గూగుల్ అనే శబ్దం మార్మోగబోతోంది: లోకేష్



అమరావతి: అన్వేషనేత్రం ప్రతినిధి

విశాఖ పట్టణం ముఖ చిత్రం ఒక్కరోజు నుంచే మారబోతుందని ఎపి మంత్రి లోకేష్ తెలిపారు. కొత్త చరిత్రకు పునాది వేసిన పవిత్రమైన రోజు అని ఆనాడు అనుకున్న నిర్ణయం ఈనాడు కార్యరూపం దాల్చిందని అన్నారు. విశాఖ: తర్లువాడలో గూగుల్ ఎఐ డేటా సెంటర్ కు భూమిపూజ చేశారు. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు, లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఎపి అభివృద్ధిలో పాలుపంచుకొంటున్న ప్రతీఒక్కరికీ, ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మొదట ప్రస్తావన జరిగిందని, ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పటి నుంచి మరో లెక్క అని ఇప్పటి నుంచి విశాఖ..డేటా ఎఐ హబ్ గా పిలుచుకోబోతున్నామని ఇక నుంచి గ్లోబల్ ఐటీ మ్యాప్ లో విశాఖ అనే పవిత్ర పట్టణం ఉండబోతుందని లోకేష్ పేర్కొన్నారు. వైజాగ్ లో జి అంటే గూగుల్ అనే శబ్దం మార్మోగబోతోందని ఐదేళ్లలో విధ్వంస పాలన చూశామని అన్నారు. పరిశ్రమలు ఎపికి రావడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయని, ఆ మూడు కారణాలు.. డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలు సర్కార్ అన్నారు. చంద్రబాబు నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ తో ప్రయోజనాలు చూపిస్తున్నామని చెప్పారు. నమో కు కొత్త అర్థం చెబుతున్నానని, నమో అంటే నాయుడు, మోడీ అని అన్నారు. పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టిస్తోందని లోకేష్ కొనియాడారు.

## బుధవారం పదో తరగతి ఫలితాలు విడుదల

హైదరాబాద్:

తెలంగాణ వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం పదో తరగతి ఫలితాలు విడుదల కానున్నాయి. హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఎస్ఎస్‌సి బోర్డ కార్యాలయంలో ఉన్నతాధికారులు టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మార్కుల మెమోను కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. పరీక్ష ఫలితాల కోసం కింద క్లిక్ చేయండి.





రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి.ముకుందరెడ్డి గారు, ఇవ్వాళ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గారిని అకాడమీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.

# సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసిన జర్నలిస్టు సంఘాల నాయకులు

సమాచార మరియు పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ముకుంద రెడ్డి గారిని ఈరోజు సచివాలయంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎఖజీ) అధ్యక్షులు శిగ శంకర్, తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ గౌస్ మొహియొద్దీన్, వీడియో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు వనం నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమం, మీడియా రంగ అభివృద్ధి, సమాచార శాఖతో జర్నలిస్టుల సమన్వయం వంటి అంశాలపై వారు చర్చించారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ సానుకూలంగా సహకరించాలని నాయకులు కోరారు.అనంతరం ముకుంద రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.






తుంగతుర్తి శాసనసభ్యులు గౌ×× శ్రీ మందుల సామేలు గారి తేది: 29.04.2026 బుధ వారం నాటి పర్యటన కార్యక్రమాల వివరాలు.

1. ఉదయం 10.30 గంటలకు జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో ౹ు ౹ణఖీ నిధులు 168.00 లక్షలతో౹ాఔణ రోడ్డు కొమ్మాల నుండి మర్రి బాయి తండా వరకు నిర్మించు బీ.టి రోడ్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

2. ఉదయం 11:30 గంటలకు తుంగతుర్తి మండల కేంద్రంలోని మీ౹ూ క్యాంపు కార్యాలయం తుంగతుర్తి యందు నూతన్ కల్(16) మద్దిరాల(61) తుంగతుర్తి(47) మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

3. మధ్యాహ్నం 12:00 గంటలకు నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామంలో శ్రీమతి షేక్ రహీనా బేగం - దావీద్ గార్ల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు...

4. మధ్యాహ్నం 12:30 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తిరుమలగిరి యందు జాజిరెడ్డిగూడెం (42) నాగారం (15) తిరుమలగిరి (45) మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొంటారు.

ఇట్టి పర్యటన కార్యక్రమాలకు సంబందిత అధికారులు, గ్రామ సర్పంచులు, మండలపార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ౹ూజూ చైర్మన్లు ,డైరెక్టర్లు, సేవాదళ్,×చీఖజ,చీ౹ూఖ×సోషల్ మీడియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వీ౹ూ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విధిగా పాల్గొనవలసిందిగా కోరడమైనది...

# ఇరాన్ దాడుల నుంచి రక్షణకు యూఎఇకి ఇజ్రాయిల్ ఐరన్ డోమ్

## అమెరికా పత్రిక సంచలన కథనం

న్యాయార్క్,

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు రగులుతున్న వేళ యూఏఈని ఇజ్రాయిల్ అనూహ్యంగా ఆదుకొంది. యుద్ధం ప్రారంభమైన తొలినాళ్లలో ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకొంది. కానీ, కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మిత్రదేశాల సాయం కోరింది. దీంతో ఇజ్రాయెల్ ముందుకొచ్చి దానికి సాయం చేసినట్లు అమెరికా పత్రిక సంచలన కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్ తన ఐరన్‌డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించడంతోపాటు.. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా అక్కడికి తరలించింది. ఇరాన్ దాడుల తీవ్రత పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ నుంచి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్‌కాల్ వెళ్లింది. ఆ తర్వాతే ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఇజ్రాయెల్ ప్రధాని నుంచి ఐడీఎఫ్ దళాలకు ఆదేశాలు వెళ్లాయి. దీంతో ఇరాన్ దాడులకు ప్రధాన టా÷–గ్గ÷ట్‌గా మారిన అబుదాబికి ఊరట లభించింది. దీంతో డజన్లకొద్దీ ఇరాన్ క్షిపణులను యూఏఈ ఈ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో అడ్డుకొంది. ఇరాన్ ఈ యుద్ధ సమయంలో మొత్తం ఆ దేశంపై 550 బాలిస్టిక్ క్షిపణులు, 2,200 డ్రోన్లు ప్రయోగించినట్లు అబుదాబి రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ చర్యతో ఇజ్రాయెల్–యూఏఈ మిత్రత్వం మరింత పెరిగినట్లు అమెరికా మీడియా సంస్థ వెల్లడించింది. ఇప్పటివరకు ఇజ్రాయెల్ దేశం బయట తన సొంత ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మోహరించింది యూఏఈలోనే. అయితే అమెరికా కూడా తన సొంత ఐరన్ డోమ్‌ను వాడుతోంది.




ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మిమ్మల్ని
మీ కుటంబాన్ని ఆ యేసుక్రీస్తు ప్రభువు
దీవించి దీవెనకరంగాచేయున్ గాక ఆమెన్

గోళ్ళ రమేష్ సీనియర్ జరలిస్ట్ లీడర్
అన్వేషనేత్రం ఎడిటర్









RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఫ్యాక్టరీల్లో భగ్గుమంటున్న 'భద్రత'





దేశంలోని అనేక కర్మాగారాల్లో పనికి వెళ్లడం అనేది ఒక యుద్ధానికి వెళ్లినట్టుగా, తమ ప్రాణాలను పణంగా పెట్టి వెళ్లినట్టుగా అనిపిస్తోంది. ఈ పరిస్థితి ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. తయారీ రంగం వృద్ధి చెందుతున్నప్పటికీ, కార్మికుల భద్రత, పని పరిస్థితులు ఇంకా ఆందోళనకరంగానే ఉన్నాయి. అసంఘటిత రంగంలో 90 శాతం పైగా కార్మికులు భద్రతా పరిధిలో లేరని నివేదికలు చెబుతున్నాయి. చాలా మంది కార్మికులు రోజుకు 12 నుంచి 14 గంటలపాటు పనిచేయవలసి వస్తోంది. 70 గంటల పనివారం వంటి ప్రతిపాదనలు ఈ ఒత్తిడిని మరింత పెంచుతున్నాయి. అంచనాల ప్రకారం దేశంలో రోజుకు సుమారు ముగ్గురు ఫ్యాక్టరీ కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. మరో 11మంది తీవ్రగాయాల పాలవుతున్నారు. గత వారంలో మూడు ఫ్యాక్టరీల్లో పేలుళ్లు సంభవించి 60 మంది కన్నా ఎక్కువ మంది చనిపోయారు. సున్నితమైన దేశాన్నయినా, ఆత్మపరిశీలన చేసుకుని తప్పులు సరిదిద్దుకునేలా హెచ్చరిస్తాయి. 1976 జులై 10న సెలెసో సమీపంలోని ఐసిఎంఇఎస్ఎ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు వల్ల ప్రజలు అత్యంత విషపూరిత డయాక్సిన్‌కు గురయ్యారు. ఈ విపత్తు తర్వాత పారిశ్రామిక ప్రమాదాలను అరికట్టేందుకు పర్యావరణ పరిరక్షణకు కఠినమైన నిబంధనలతో 'సెవెసో డైరెక్టర్'ను 1982లో యూరప్ దేశాల యూనియన్ అమలులోకి తెచ్చింది. ఈ సంఘటన పారిశ్రామిక భద్రతలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. 2019 2022 మధ్యకాలంలో యూరప్ యూనియన్ దేశాల్లో ఏడాదికి 22 వంతున పారిశ్రామిక ప్రమాదాలు జరిగాయి. కొరియాలో లిథియం బ్యాటరీ మేకర్ ఎయిర్‌సెల్ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 23మంది కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ ప్రమాదానికి బాధ్యుడ్ని చేస్తూ ఆ సంస్థ సిఇఒకు నిన్న నాలుగేళ్ల జైలు శిక్ష విధించిన సంఘటన గమనార్హం. కానీ మనదేశంలో ఫ్యాక్టరీ ప్రమాదాల గురించి ఎవరూ అంతగా పట్టించుకోవడం లేదు. ఒకవిధంగా ఈ ప్రమాదాలు సర్వసాధారణమే అన్నట్టు మనం మొద్దుబారిపోయాం. గతవారం వేదాంత బాయిలర్ పేలుడు, ఈ వారం తమిళనాడు, కేరళ బాణాసంచా ఫ్యాక్టరీల్లో పేలుళ్లు జరిగాయి. అయితే అవి బస్సుల దహనాలు, రోడ్డు ప్రమాదాల కన్నా ఎక్కువేం కాదు. బస్సుల ప్రమాదాలు ఏడాదికి వందలాది మందిని బలిగొంటుండగా, రోడ్డు ప్రమాదాలు ఏటా లక్షాఎనభై వేలమంది ప్రాణాలు తీస్తున్నాయి. తమిళనాడు లోని ఓ బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 17మంది మృతి చెందారు. ఈ ప్రమాదం గురించి మరువక ముందే కేరళ లోని త్రిసూర్ జిల్లాలో ఓ బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం సంభవించి 13 మంది కార్మికులు అక్కడికక్కడే మంటల్లో బూడిదయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ కూడా కొన్ని పరిశ్రమల ప్రమాదాలకు ప్రత్యక్షసాక్షిగా నిలబడుతోంది. 2019లో ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం సంభవించి 43 మంది స్లీపింగ్ వర్కర్లను పొట్టనపెట్టుకుంది. మన కళ్లల్లో జీవితం చాలా తృణప్రాయం. అందుకనే ఫ్యాక్టరీల్లో ఫైర్ ఎగ్జిట్స్ ఉండడం లేదు. ఎలక్ట్రికల్ సిస్టమ్స్ ఓవర్‌లోడ్ అవుతుంటాయి. బాయిలర్ల నిర్వహణ చాలా అధ్వానం. ఇవన్నీ మనకు నిత్యం ప్రత్యక్ష సాక్షాలే. భద్రతా ప్రమాణాలు పాటించకుండా ప్రమాదకరమైన రసాయనాలను నిల్వ చేస్తుంటారు. భోపాల్ గ్యాస్ దుర్ఘటన తీవ్ర పరిణామాలు మనకు తెలిసిందే. 1984 డిసెంబర్ 23 తేదీల్లో భోపాల్ లోని యూనియన్ కార్బయిడ్ పురుగు మందుల కర్మాగారం నుండి మిథైల్ ఐసోసైనెట్ అనే విషవాయువు లీకై వేలాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. కంటిచూపు కోల్పోవడం, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో దాదాపు 5 లక్షల మంది బాధితులయ్యారు. ఇది ప్రపంచం లోనే అత్యంత ఘోరమైన పారిశ్రామిక విపత్తుగా పరిగణించబడుతోంది. 2020 లో ప్రతి 973 ఫ్యాక్టరీలకు ఒకే ఒక ఇన్‌స్పెక్టర్ ఉండేవారంటే ఫ్యాక్టరీల తనిఖీ ఎలా జరుగుతుందో దీన్ని బట్టి తెలుస్తుంది. దేశ రాజధాని ఆటో అనుబంధ పరిశ్రమల ప్రమాదాలకు పేరు పొందింది. ఈ పరిశ్రమల్లో వర్కర్లకు ఎప్పుడు కాళ్లు, చేతులు తెగిపోవడం, గాయాలవ్వడం పరిపాటి. అయినా ఈ వివరాలేవీ రికార్డుకెక్కవు. తనిఖీలు జరిగేటప్పుడు ఈ చిన్నపాటి ప్రమాదాలు తక్కువగానే జరిగినట్టు రికార్డులు చూపిస్తుంటారు. 2012 నుంచి 2020 వరకు తనిఖీల్లో చాలా తక్కువ సంఖ్యలో ప్రమాదాలు జరిగినట్టు ఆయా యాజమాన్యాలు అధికారులకు రికార్డులు చూపించడం గమనార్హం. ప్రమాదాల వివరాలను దాచిపెట్టడం లేదా బయటపెట్టడానికి ఒప్పుకోకపోవడం చేసినంత కాలం ఫ్యాక్టరీల్లో కార్మికుల సమస్యలకు పరిష్కారం లభించదు. 2017లో ఒక అధ్యయనం ప్రకారం దేశంలో వృత్తిపరమైన ప్రమాదాలు ఏటా 48,000 వరకు జరుగుతున్నాయని తేలింది. ప్రభుత్వం మాత్రం ఈ సంఖ్య కేవలం 1109 మాత్రమే అని చూపించింది. ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికుల్లో 90 శాతం మంది అసంఘటిత కార్మికులే ఉన్నారని చెప్పవచ్చు. పని పరిస్థితుల సంగతి ఇక చెప్పలేం. అధికారిక రంగ కార్మికుల విషయంలో కూడా చాలా ప్రమాదాలను పరిశ్రమల యాజమాన్యాలు సరిగ్గా నమోదు చేయడం లేదు సరికదా ఏదైనా ప్రమాదం జరిగితే పోలీసులు, ఆస్పత్రి వర్గాలు రాజీధోరణి అవలంబించడమే ప్రధాన లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంఘటనలు ఉన్నాయి. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఒ) కార్మికుల పాలిట మనదేశం ప్రమాదకరమైన దేశమని ముద్ర వేసింది. ఇకనైనా ఈ అపకీర్తి తుడిచిపెట్టడానికి ఏదో ఒకటి చేయాల్సి ఉంది.

# మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

**వాషింగ్టన్ :**

ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం




పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

# ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

**గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం**

**న్యూఢిల్లీ:**

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వ్యూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

**ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి**

**రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు**

**ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస**

**న్యూఢిల్లీ :**

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



# యుద్ధంతో ప్రపంచానికి ముప్పు చమురు ఆధిపత్యం కోసం ట్రంప్ ఆరాటం

## మోడీ విశ్వగురు కాదు.. విశ్వ బానిస..

## సిపిఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు

## యుద్ధ విమోచన కోసం అందరూ ఆలోచించాలి

## రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**నల్లగొండ టౌన్,అన్వేష నేత్రం, ఏప్రిల్ 28:**

యుద్ధంతో ప్రపంచ మానవాళికి ప్రత్యక్షంగా పరోక్షంగా ముప్పు ఉందని సిపిఐ(ఎం )పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు పేర్కొన్నారు. నల్లగొండ నగరంలోని స్టే ఇన్ హోటల్ లో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం ప్రపంచ శాంతి కి విఘాతం అనే అంశంపై టి ఎస్ యు టి ఎఫ్, సిఐటియు, పీపుల్స్ ప్రోగ్రెస్ ఫోరం నలగొండ ఆధ్వర్యంలో మంగళవారం పీపుల్స్ పోగ్రెస్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. సెమినార్ ను రాఘవులు ప్రారంభించి మాట్లాడుతూ ఇజ్రాయిల్ అమెరికా ఇరాన్ పై ఆక్రమిత యుద్ధం మొదలుపెట్టి 61 రోజులు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంపు ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తూ ప్రపంచ దేశాలపై ఆధిపత్య పెత్తనం సాగించాలని ఆకాంక్షతో వెనిజులా అధ్యక్షుని అరెస్టు చేసి నిర్బంధించారని చెప్పారు. ఇరాన్ వెనిజులా, దేశాలలో ఉన్న చమరు నిలువలను ఆధీనంలోకి తెచ్చుకోవాలని ఆరాటంతో యుద్ధం ప్రారంభించారని అన్నారు. ఇరాన్ దేశంలో అను ఆయుధా లు అని బాంబులు నిలువలు ఉన్నాయి అని సాకుతో యుద్ధం ప్రారంభించిన ట్రంప్ పది రోజుల్లో యుద్ధం ముగుస్తుంది ఇరాన్ తమ ఆధీనంలోకి వస్తుందని ట్రంప్ కలలుగన్నారని రాతియుగానికి ఇరాన్ ను నెట్టివేస్తామని మొదట్లోప్రకటించారనీ. అలా కాకుండా ఇజ్రాయిల్ అమెరికా దాడులకు ఇరాన్ ప్రతిఘటించి ప్రాణాలైనా అర్పిస్తాం అమెరికాకు లొంగిపోమని సాహసోపేతంగా యుద్ధం చేసిందన్నారు. . ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆదేశ ప్రజలకు కూడా లాభం చేకూరాదాని ఆదేశ ప్రజలు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. యుద్ధం వల్ల అమెరికా సైతం






ఆర్థికంగా నష్టపోతుందని యుద్ధం ఆపాలని ఆదేశ ప్రజలు కోరుతున్నప్పటికీ ఆ దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడిదారుల కోసం యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ట్రంపు చేస్తున్న యుద్ధంతో ఆ దేశ ప్రజలతో పాటు ప్రపంచం మొత్తం వ్యతిరేకిస్తుందని చెప్పారు.మోడీ విశ్వగురు కాదు.. విశ్వ బానిస..భారతదేశ ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ అమెరికా చెప్పుచేతల్లో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ ట్రంపు ఆదేశాలను పాటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు వేల సంవత్సరాల నుంచి స్నేహ స బంధాలు ఉన్న ఇరాన్ తో పరస్పర వ్యాపార ఒప్పందాలను విరమించుకోవాలని ట్రంప్ సూచించిన దగ్గర వ్యాపారం కొనసాగించాలని చెప్పడంతో అమెరికా ఆదేశాలను పాటించి విశ్వ గురువుగా చెప్పుకునే మోడీ విశ్వ బానిసగా మారిపోయారని అభివర్ణించారు.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతులు దిగుమతులు నిలిచిపోయాయని అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడిందని, రాబోయే కాలంలో ఎరువుల కొరత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు

యుద్ధ విమోచన కోసం అందరూ ఆలోచించాలి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.

ప్రపంచ రౌడీలాగా వ్యవహరిస్తున్న ట్రంప్ విధానాలతో ఆర్థిక పరిస్థితుల తారుమారు అవుతున్నా ని పేర్కొన్నారు. యుద్ధాల వల్ల ప్రపంచవ్యాప్తంగా నష్టం జరుగుతుందని మొదటి, రెండవ ప్రపంచ యుద్ధ ప్రభావం నేటికీ ఉందని దానికి ప్రత్యక్ష సాక్ష్యం గా హిరోషిమా నాగసాకి పట్టణాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రభావంతో భారతదేశంలో సైతం సకాలంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఎరువులు దొరకక ధరలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రతి ఒక్కరూ యుద్ధ విమోచన కోసంఆలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ప్రస్తుతం యుద్ధాలు కాదు కావాల్సింది శాంతి అని పేర్కొన్నారు. శాంతి కోరుకున్న ప్రతిచోట ప్రశాంతంగా జీవనం సాగుతుందన్నారు. యుద్ధం అంటే మనుషులను చంపడం ఆస్తుల్ని ధ్వంసం చేయడమే కదా అని పేర్కొన్నారు.

ఈ సెమినార్ లో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హషం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, రాష్ట్ర రైతు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరమళ్ళ వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాల్లం మహేష్, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి కన్వీనర్ రాములు. టిఆర్టిఎఫ్ జిల్లా కార్యదర్శి తరాల పరమేష్, దండంపల్లి సత్తయ్య, లక్కపాక రాజు, అవుట రవీందర్, పెంజర్ల సైదులు, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, నాంపల్లి ఎక్సభిషన్ గ్రౌండ్స్ , కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర స్థాయి శిక్షణ శిభిరం లో......
జై కాంగ్రెస్, జై టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, జై కాంగ్రెస్ సేవాదల్.
ఆలేటి. మాణిక్యం
కాంగ్రెస్ సేవాదల్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు.



తెలంగాణ రాష్ట్ర నూతన డిజిపీ గా ఏంపికైన సీవీ ఆనంద్ సార్ గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటీకాల గణేష్..





రంగారెడ్డి జిల్లా ఎల్.బి నగర్ నియోజకవర్గం రాజీవ్ గాంధీ నగర్....
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ. సెల్ ఎల్.బి నగర్ నియోజకవర్గం మాజీ చైర్మన్, రాజీవ్ గాంధీ నగర్ బస్తీ పెద్దన్న జోగు రాములన్నతో ఆత్మీయ బంధం నేను హైదరాబాద్ ఉంటున్న సందర్భంలో అన్నతో పరిచయం ఏర్పాడిన నుంచి నేటి వరకు హైదరాబాద్ లో ఏమైనా సమస్యలపై వస్తే కచ్చితంగా అన్నతో మాట్లాడి క్లియర్ చేయడంలో కీలక పాత్ర రాములన్నది వీ౹రూా ఉద్యమానికి అండగా ఉంటూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు...ఈరోజు ఎల్.బి నగర్ రాజీవ్ గాంధీ బస్తిలో అయన నివాసానికి వెళ్లి జోగు రాములన్న భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్న...ఈ కార్యక్రమంలో వీ౹రూా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు డా.మల్లెపాక అనిల్ కుమార్ మాదిగ సీనియర్ నాయకులు మల్లెపాక నాగార్జున మాదిగ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు చింత శివశంకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు...
బోడ సునీల్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్న
శ్రీ సి.వి. ఆనంద్ ఖ౹రూా సార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు
మీ నాయకత్వంలో పోలీస్ వ్యవస్థ మరింత పారదర్శకంగా,ప్రజలకు చేరువగా,న్యాయం-భద్రతలను బలోపేతం చేస్తుందని నమ్ముతున్నాము.
మీ సేవలు సమాజానికి ఆదర్శంగా నిలవాలి... న్యాయం కోసం పోరాడే ప్రతి వాణికి మీరు బలంగా నిలవాలని ఆకాంక్షిస్తూ...
మీ డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్ ౘ చైర్మన్



## డీజీపీ ఆఫీస్‌లో ఎమ్మెల్యే మందుల సామెల్ అన్న తో అనుకోని భేటీ

హైదరాబాద్: డీజీపీ కార్యాలయంలో జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ అనుకోకుండా ఎమ్మెల్యే మందుల సామెల్ అన్న గారిని కలిశారు. ఈ సందర్భంగా పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు.


## నూతన కమిషనర్ ను కలిసిన టీయుడబ్ల్యూజే నేతలు

రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన జి.ముకుందరెడ్డిని, ఇవ్వాళ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఖఔజీ) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో రాష్ట్ర బాధ్యులు సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని విరాహత్ కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో టీయుడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డిలు ఉన్నారు.



రంగారెడ్డి జిల్లా ఎల్.బి నగర్ నియోజకవర్గం రాజీవ్ గాంధీనగర్....
జోగు రాములన్న మరణం దళిత జాతికి తీరని లోటు...
డా ఆలేటి శ్రీనివాస్ గౌడ్
పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ. సెల్ ఎల్.బి నగర్ నియోజకవర్గం మాజీ చైర్మన్, రాజీవ్ గాంధీ నగర్ బస్తీ పెద్దన్న జోగు రాములన్న ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ
మరణించారు...ఈరోజు వారి నివాసానికి వెళ్లి జోగు రాములన్న భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గారు అనంతరం జోగు రాములన్న ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడుని కోరుకుంటున్నారు....ఈ
కార్యక్రమంలో వీ౹రూా కళా మండలి అధ్యక్షులు మల్లెపాక అనిల్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, చింత శివ శంకర్ మాదిగ పాల్గొన్నారు...





# మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కొడులకు వ్యతిరేకంగా పోరాడాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు




సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్: 28 (అన్వేషనేత్రం):;

మేడే పోరాట స్ఫూర్తితో లేబర్ కొడుకులకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు కోరారు. మంగళ వారం నాడు ఎంవీన్ భవన్ లో సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశం లో నెమ్మాది మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి 29కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం కుదించి కార్పొరేట్ సంస్థలకు లాభాలు తెచ్చే కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడులను తన అధికార మంద బలం తో నవంబర్ 22 న పార్లమెంటులో గెజిట్ చేసి ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారని నెమ్మాది తెలిపారు. లేబర్ అమలు కావడం వల్ల కార్మికునికి చట్ట బద్ధమైన హక్కులు కోల్పోయి ఎనిమిది గంటల పని కాస్త 12 గంటల పని వచ్చిందని, యూనియన్ లు పెట్టుకునే అవకాశాని కష్టతరం చేశారని, దీంతో వేతనాలు పెంపు, యూనియన్ గుర్తింపు ఎన్నికలు లేకుండా చేస్తూ కట్టు బానిసలు గా లేబర్ కోడలు కట్టి పడేస్తున్నాయని నెమ్మా ది ఆవేదన వ్యక్తం చేశారు. మేడే వారోత్సవాల సందర్భంగా గ్రామ గ్రామాన లేబర్ కొడుకులకు వ్యతిరేకంగా ఎర్ర జెండాలు ఎగుర వేయాలని కార్మిక చట్టాలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని నెమ్మాది కోరారు. ఈ సమావేశానికి సాయి కుమార్ అధ్యక్షత వహించగా టౌన్ కో కన్వీనర్ శివ కృష్ణ కుమార్, పరమేశ్, రఫీ,మార్క్, మాచర్ల సైదులు, దానేల్, శేఖర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి.

## వాడ వాడలా ఎర్రజెండాలను ఎగురవేయండి

## ఏ ఐ టి యు సి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు పిలుపు




సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :28 (అన్వేషనేత్రం):

ప్రపంచ కార్మికుల పర్వ దినం 141వ మేడే ను జయప్రదం చేయాలని, పట్టణశీలోని వాడ వాడలా ఎర్రజెండాలను ఎగుర వేయాలని ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు పార్టీ శ్రేణులకు, కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అన్ని సెంటర్లో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులు, సిపిఐ కార్యకర్తలు, ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను వాడ వాడలా గ్రామ గ్రామాన ఎర్రజెండాలు జెండాలని ఎగరవేసి మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో వెట్టిచాకిరి, బానిసత్వం నుండి విముక్తి కోసం 8 గంటల పని దినాన్ని కోరుతూ కార్మికుల వీరొచిత పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు ఆనాడు అమెరికా ప్రభుత్వం జరిపిన కాల్పుల్లో వేలాదిమంది కార్మికుల పాణాల అర్పించారని వారి రక్తంతో తడిసిన చొక్కయే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాగా కార్మికుల వర్గాన్ని స్ఫూర్తిని ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మం పార్టీ రాము, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్ర విజయవంతం కావాలి

## చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి

సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :28 (అన్వేషనేత్రం):

తమ జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని ముస్లింలు కోరుకుంటారని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. పవిత్ర మక్కా సందర్శన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో సూర్యాపేట నుండి బయలు దేరి వెళుతున్న 40 మంది యాత్రికులకు మున్సిపల్ చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలియజేశారు. హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని సురక్షితంగా తిరిగి రావాలని అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్టార్ట్ బ్లాంకెట్ హాల్లో హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు హజ్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాత్రలు మనసుకు ప్రశాంతతను, ఆధ్యాత్మిక శక్తిని అందిస్తాయని ఆమె పేర్కొన్నారు. హజ్ యాత్రలో పాల్గొనే భక్తులు నియమ నిష్ఠలతో, భక్తి శ్రద్ధలతో ముందుకు సాగాలని సూచించారు. యాత్రికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,



ప్రభుత్వం సూచించిన భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆమె సూచించారు. హజ్ యాత్ర ప్రతి భక్తుడికి మంచి అనుభవాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని అందించాలని ఆకాంక్షిస్తూ, సుఖసంతోషాలతో తిరిగి రావాలని కోరుతూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్స్ జహీర్, గుణగంటి హేమా సతీష్, తహేర్, హాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఖలీల్ సాబ్, సెక్రటరీ అబు బకర్ సిద్ధిక్, మౌలానా సాబ్, జిల్లా హాజ్ కమిటీ సభ్యులు ఇమ్రాన్, ఎండి మజహర్, తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ టౌన్, అన్వేషనేత్రం, ఏప్రిల్ 28:

రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం ఆయన చిట్యాల మండల కేంద్రంలోని ఉదయ్ రైస్ మిల్, వెంకటేశ్వర రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లు యజమానులతో ఆయన మాట్లాడుతూ ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రోజుకు కనీసం 10 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని, పనిని తగ్గించకుండా పూర్తి సామర్థ్యంతో కొనసాగించాలని చెప్పారు. అలాగే హమాలీల సంఖ్యను



పెంచి ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే సూచనలు ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తనిఖీ సమయంలో గోదాముల్లో గన్ని బ్యాగుల నిల్వలు, స్థలము, అన్‌లోడింగ్ జరుగుతున్న లారీలను పరిశీలించిన కలెక్టర్ రోజుకు ఎన్ని లారీలు అన్‌లోడ్ అవుతున్నాయని, ప్రస్తుతం ఎంతమంది హమాలీలు పనిచేస్తున్నారని? వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరానికి అనుగుణంగా మరింత మంది హమాలీలను నియమించుకోవాలని కలెక్టర్ తెలిపారు. అన్లోడింగ్ తొందరగా చేయకపోతే సంబంధిత మిల్లులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైతే రా రైస్ మిల్లు నుంచి హమాలీలను తీసుకొచ్చి వారితో అన్లోడింగ్ చేయించాలని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మిల్లు యజమానులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రాంపతి నాయక్, తహసిల్దార్ విజయ్, పౌరసరఫల డిటి ప్రదీప్, మిల్లు ఓనర్లు రమేష్ ,నరేష్. జిపిఓ జ్యోతి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు .


# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి డివిజన్‌కు రూ.10 లక్షలు'

## కార్పోరేషన్ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి.


నల్లగొండ టౌన్,అన్వేషనేత్రం,ఏప్రిల్ 28:

నల్లగొండ నగరాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని, ప్రతి డివిజన్ మౌలిక సదుపాయల కల్పనకు రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని నల్లగొండ కార్పోరేషన్ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండ కార్పోరేషన్ సమావేశంలో..నల్లగొండ నగరాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని, మంగళవారం నల్లగొండ కార్పోరేషన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించి అ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. వేసవి కాలం ప్రారంభమై ఎండలు ముదిరినందున ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు సమస్య రాకుండా చూడాలని, ఎక్కడ ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కార్పోరేటర్లను కోరారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.15వ డివిజన్ కార్పోరేటర్, బీఆర్ఎస్ నాయకుడు దొడ్డి రమేశ్ మాట్లాడుతూ.. చీలిన గ్రామాలు, శివారు ప్రాంతాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అభివృద్ధి చెందిన డివిజన్లకు సమానంగా వీలిన గ్రామాల్లో నిధులు కేటాయించడం వల్ల అభివృద్ధిలో పోటీ పడలేవని ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. 24వ కార్పొరేటర్ గోపగాని స్వాతీరాజశేఖర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌ను ఇష్టానుసారంగా చేయడంతో ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లో కూడా పబ్లిక్, సెమి పబ్లిక్ జోన్లుగా కేటాయించడం వల్ల వారు వల్ల చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా 485, 488 సర్వే నంబర్లను వాటి నుండి తొలగించాలన్నారు.ఈ సమావేశంలో కమిషనర్ బచ్చులకూరి శరత్ చంద్ర, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, కార్పోరేటర్లు మారగోని భవానీ గణేష్, కుందురు దీపికా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పెరిక






యాదయ్య, పేర్ల మల్లేశ్వరి ఆశోక్, రత్నపురం తారకమ్మ శ్రీనివాస్, బణావత్ దీప్లానాయక్, మహ్మద్ ఇబ్రహీం, మారగోని నవీన్ గౌడ్, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, రామగిరి అఖిల్, దాసరి సాయికుమార్, రఫియొద్దీన్, అల్లి సుభాష్ చంద్రబోస్, పిల్లి కృష్ణంరాజు, అలకుంట్ల ఝాన్సీ నాగరత్నంరాజు, అదికారులు పాల్గొన్నారు.



# బీసీ కులగణనపై కేంద్రం స్పష్టత ఇవ్వకపోతే ప్రధాని పర్యటనను అడ్డుకుంటాం

## జాతి జనగణనలో బీసీ కుటుంబాలను ఎందుకు లెక్కించడం లేదు .

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 28:

బీసీ కులగణనపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా జాతీయ జన గణనలో దేశ ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం బీసీలను నమ్మించి మోసం చేయడమైనని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు మంగళవారం నల్లగొండలోని బీసీ నాయకులు సుంకరి మల్లేష్ గౌడ్ నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 30 2025 రోజున ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్లో ఈ దప జరిగే జాతి జనగణనలో సమగ్ర కులగననా చేపడతామని నిర్ణయం తీసుకొని తీరా నిన్నటి నుండి జరుగుతున్న జాతి జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించకుండా కేంద్రం బీసీలను పచ్చి మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు కేంద్ర ప్రభుత్వం 33 ప్రశ్నలతో ప్రశ్నావళిని రూపొందించి 34వ ప్రశ్నగా బీసీ కుటుంబాలను ఎందుకు చేర్చలేదని ఆయన ప్రశ్నించారు బీసీ కులాలను లెక్కించకుండా జాతి జన గణన ఎన్నిసార్లు చేపట్టిన బీసీలకు ఒరిగేది ఏమీ లేదని బీసీలకు ప్రయోజనం లేని జాతి జనగణన ఎవరికోసమని ఆయన ప్రశ్నించారు బీసీ కులగణనపై బిజెపి సమాధానశీ ఇవ్వకుంటే మే 10వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టబోయే తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. మహిళా బిల్లు అడ్డుకునేవారు మహిళా ద్రోహులు అంటున్న బిజెపి బీసీ మహిళలకు సబ్ కోట కల్పిస్తామని ఎందుకు అనడం లేదని ఆయన ప్రశ్నించారు మహిళ ఆగ్రహ సభలు నిర్వహిస్తున్న బిజెపి ఏ మహిళల ప్రయోజనాల కోసం ఈ బిల్లు తీసుకువస్తుందో సమాజానికి తెలుసని, దేశంలోని 40



కోట్ల మంది బీసీ మహిళల ఆకాంక్షలను గౌరవించకుండా కేవలం 10 శాతం ఉన్న మహిళల కోసం మహిళా బిల్లు తీసుకువస్తే సహించేది లేదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు మహిళా బిల్లు పేరుతో మరో 80 సంవత్సరాలు అగ్రకులాలే అధికారంలో ఉండాలని ఉంటారని, మహిళా బిల్లు వలన అగ్రకుల నాయకుల భార్యలు, వారి కుటుంబ సభ్యులు మాత్రమే మహిళా విలువల్ల లబ్ధి పొందుతారని నిజమైన బీసీ మహిళలకు మహిళా విలువల్ల ఏమాత్రం లాభం లేదని ఆయన తెలిపారు బీసీ డిమాండ్ల సాధన కోసం గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో సుంకర మల్లేష్ గౌడ్, బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, సాయిబాబా ముదిరాజ్, గూడూరు భాస్కర్, జేల్లా ఆదినారాయణ, నల్ల మధు యాదవ్ బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో బీఆర్ఎస్‌కు మరో భారీ షాక్ తగిలింది.



బీఆర్ఎస్ ప్రతిపాదిత చైర్మన్ అభ్యర్థి కొత్తల లలితమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా సంచలనంగా మారింది. మైనంపల్లి రోహిత్ రాజకీయ చక్రాన్ని తిప్పుతూ కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకూ పెంచుతున్నాడు. ఆయన చురుకైన వ్యూహాలతో మెదక్ రాజకీయాల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కనిపిస్తోంది.వార్డు నంబర్ 3, 4 కౌన్సిలర్లు కొత్తల లలితమ్మ, ధర్మిశెట్టి స్వరూపతో పాటు సీనియర్ నాయకుడు విశ్వం కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. వీరందరూ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు గారి సమక్షంలో పార్టీలో చేరడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.మెదక్‌లో కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయ దిశగా దూసుకుపోతుండగా, బీఆర్ఎస్ పార్టీ మాత్రం అంతర్గత విభేదాలు, గుంపు రాజకీయాలతో తీవ్రంగా బలహీనపడుతోంది. ఇప్పటికే కొనసాగుతున్న అంతర్గత కలహాలు పార్టీని పూర్తిగా కుదేలు చేస్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్, ట్రైనింగ్ క్యాంపు లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బొమ్మా. మహేష్ కుమార్ గౌడ్ గారితో, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం

## జనగామ జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కిషోర్ ఝా గారిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు..





ఈ సందర్భంగా పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియ పనులను వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన పూర్తి చేయాలని వారు కలెక్టర్‌ను కోరారు. రైతులు ఇబ్బందులు పడకుండా సకాలంలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.. అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రద్ధాంజల





గౌరవ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారి జూ=నా మారబోయిన మధుసూదన్ గారు గుండెపోటుతో మరణించగా, మిర్యాలగూడ పట్టణంలో వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన గౌరవ తెలంగాణ రాష్ట్ర =ఉదీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,
తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,
ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు....
మరియు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు ,
ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారు ,
డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు తిప్పర్తి మాజీ ఎంపీపీ
పాశం రాంరెడ్డి గారు అనేక మంది
బంధువులు మిత్రులు జనరలిస్ట్
నాయకులు పాల్గొన్నారు



: మన రాజోలు గ్రామ నివాసి నేలపోగుల దుర్గయ్య( స్కూల్ అసిస్టెంట్ హిందీ టీచర్) గారి కూతురు నేలపోగుల భూమిక శ్రీ వీదీదీూ పూర్తి చేసుకుని పట్టా అందుకున్న శుభ సందర్భంగా మన రాజోలు గ్రామ ప్రజల తరుపున హార్దిక శుభాకాంక్షలు....అలాగే వైద్య విద్యలోూా + కూడ పూర్తి చేసి సమాజానికి మరియు మన గ్రామానికి అనేక మంది బడుగు
బలహీనవర్గాల పేద ప్రజల కు
సేవచేయాలని కోరుకుంటూ
మీ అభివృద్ధిని కోరుకునే
సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

# అవగాహన సదస్సు ఘనవిజయం






**అన్వేషనేత్రం ప్రతినిధి**

తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో ఆయిల్ పామ్ తోటల పెంపకంపై ప్రభుత్వం చేపట్టిన అవగాహన సదస్సు ఘనవిజయంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న పథకాల ఫలితంగా ఈ కార్యక్రమం విస్తృత స్పందనను పొందింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా టీజి ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.. హాజరై రైతులకు మార్గనిర్దేశం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు విస్తృతంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, నాణ్యమైన నాట్లు, ఉచిత సాంకేతిక మార్గదర్శకాలు రైతుల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, వ్యవసాయ రంగాన్ని లాభదాయక దిశగా మలచడంలో ఆయిల్ పామ్ పంట కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు..సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లేందుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక





వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయిల్ పామ్ సాగు కీలకమని, రైతుల భవిష్యత్తును బంగారు బాటలో నడిపే పంటగా ఇది మారబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలు కూడా వ్యవసాయ రంగంలో చురుకుగా పాల్గొనేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు..ఈ సందర్భంగా టిజి ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి గారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దూరదృష్టి నిర్ణయాల వల్ల ఆయిల్ పామ్ సాగు వేగంగా విస్తరిస్తోందని ప్రశంసించారు. రైతులకు పూర్తి స్థాయి మద్దతు, కొనుగోలు హామీ, మార్కెట్ సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత బలపరుస్తోందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట దీర్ఘకాలికంగా అధిక లాభాలను అందించే పంటగా నిలుస్తోందని, రైతులు ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు..సరైన నీటిపారుదల, ఎరువుల వినియోగం, ఆధునిక పద్ధతులు పాటించడంలో ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఆయన తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఆయిల్ పామ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. మధ్యవర్తుల ప్రభావం తగ్గించి, నేరుగా సంస్థలతో అనుసంధానం చేసే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు..ఈ కార్యక్రమంలో నిపుణులు రైతుల సందేహాలకు సమగ్ర సమాధానాలు ఇస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడానికి అవసరమైన సూచనలు అందించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి అవగాహన సదస్సులు రైతుల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని రైతులు అభిప్రాయపడ్డారు. మొత్తం మీద ఈ కార్యక్రమం రైతులకు మార్గదర్శకంగా నిలిచి, ప్రభుత్వంపై వారి నమ్మకాన్ని మరింత బలపరిచింది..

## డిప్యూటీ సీఎం సిపిఆర్వో మధుసూదన్ మృతి పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి తీవ్ర దిగ్భ్రాంతి..

మిర్యాలగూడలోని మధుసూదన్ నివాసానికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి,నివాళులర్పించిన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు.. మధుసూదన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మంత్రి గారు అండగా ఉంటానని భరోసా ఇచ్చి తక్షణ





ఆర్థికసాయం కింద ఐదు లక్షల రూపాయలను అందజేశారు.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డీ గారు మనసున్న మహారాజని అక్కడఉన్న వారు అభిందించారు ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ..నల్లగొండ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా దశాబ్ద కాలం పాటు సేవలందించిన మధుసూదన్ నాకు ఎంతో సన్నిహితుడు ఇటీవల డిప్యూటీ సీఎం వద్ద జరిగిన ఆర్ అండ్ బి శాఖ రివ్యూలో రోడ్ నెట్వర్క్ ప్రెస్ నోట్ విషయంలో ఆయనతో సుదీర్ఘంగా చర్చించాను..ఆ జ్ఞాపకాలు ఇంకా కళ్ల ముందే కదలాడుతున్నాయి..చిన్న వయసులోనే మధు హఠాన్మరణం చెందడం తీరని లోటని,వారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని అన్ని కులాల అన్ని మతాల వారిని ఆదరించి ఆదుకొనే మహోన్నత మైన మనసున్న వ్యక్తి అయన ఆ కుటుంబాన్ని ఆదు కోంటానని మంత్రి భరోసా ఇచ్చారు..



## బైపీసీలో రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించిన శివర్ల ధరణికి మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందనలు.. ఆర్థిక సాయం అందజేత..

**మిర్యాలగూడ టౌన్:-**

భవిష్యత్ లో ఉన్నత చదువులకు అండగా ఉంటానని భరోసా.. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో 994 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు పొందిన శివర్ల ధరణిని మంగళవారం రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



అభినందించారు.. విద్యార్థినిని సన్మానించి,భవిష్యత్ ఉన్నత చదువులకు పూర్తి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు..మిర్యాలగూడ నియోజకవర్గం,మిర్యాలగూడ మండలానికి చెందిన యాదగిరి,జ్యోతి దంపతుల కుమార్తె శివర్ల ధరణి గురుకుల మైనారిటీ కాలేజీలో చదువుతూ ఈ ప్రతిభ కనబరచడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు..పట్టుదల,క్రమశిక్షణ,స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఎలాంటి శిఖరాన్నైనా అధిరోహించవచ్చని ధరణి తన ప్రతిభతో నిరూపించిందని పేర్కొన్నారు..ఈ సందర్భంగా విద్యార్థినికి ప్రోత్సాహకంగా మంత్రి ఆర్థిక సాయం అందజేశారు..మెడిసిన్ చదవాలనే తన కోరికను మంత్రికి తెలుపగా భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించి కుటుంబానికి,సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు తదితరులు పాల్గొన్నారు



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట





## వరుసగా వికెట్లు కోల్పోవడం మా పతనాన్ని శాసించింది

బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమికి ప్రధాన కారణమని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్ అన్నాడు. 15-20 పరుగుల అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదన్నాడు. అయినప్పటికీ తమ బౌలర్లు మ్యాచ్‌ను ఆఖరి ఓవర్ వరకు తీసుకెళ్లారని కొనియాడాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో శనివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. 175 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5 ఓవర్లలోనే ఛేదించి చిరస్మరణీయమైన విజయాన్నందుకుంది. డేవిడ్ మిల్లర్(10 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 22 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్‌తో ఆర్సీబీ పతనాన్ని శాసించాడు. ఆఖరి ఓవర్‌లో ఢిల్లీ విజయానికి 15 పరుగులు అవసరం కాగా.. రొమారియో షెపర్డ్ బౌలింగ్‌లో వరుసగా 6,6,4 బాది మరో బంతి మిగిలి ఉండగానే మిల్లర్ మ్యాచ్‌ను ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రజత్ పాటిదార్.. మిడిల్ ఓవర్లలో వరుసగా వికెట్లు కోల్పోవడం తమ పతనాన్ని శాసించిందని అభిప్రాయపడ్డాడు. తొలి ఇన్నింగ్స్‌లో పిచ్ కూడా చాలా నెమ్మదిగా ఉందని తెలిపాడు. 'మ్యాచ్ చాలా ఉత్కంఠగా సాగింది.

## సూర్య కెప్టెన్సీకి శ్రేయస్ అయ్యర్ ఎసరు..!

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లోనూ సూర్యకుమార్ యాదవ్ తన వైఫల్యాన్ని కొనసాగిస్తున్నాడు. మరోవైపు పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. కెప్టెన్‌గా పంజాబ్ కింగ్స్‌ను ఓటమెరుగని జట్టుగా నడిపిస్తున్నాడు. ముంబై ఇండియన్స్ జట్టుపై కేవలం 35 బంతుల్లో 66 పరుగులు చేసి పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.దాంతో సూర్యకుమార్ యాదవ్ టీ20 కెప్టెన్సీకి ప్రమాదం పొంచి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయ్యర్ నిలకడైన ప్రదర్శన జాతీయ సెలక్షన్ కమిటీ దృష్టిని ఆకర్షించినట్లు తెలుస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్‌ను సూర్య విజేతగా నిలబెట్టినా.. గతేడాదిగా అతను బ్యాటింగ్‌లో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడు. తాజా ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 106 పరుగులు మాత్రమే చేసాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ అమెరికాతో మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విఫలమయ్యాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో డకౌట్ అవ్వడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ 2028తో పాటు తదుపరి రెండు టీ20 ప్రపంచకప్‌లను దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ టీమ్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో ఉంది. ఈ ప్రణాళికల్లో భాగంగా బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేసే ఆటగాడినే కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఇంగ్లండ్, ఐర్లాండ్ సిరీస్‌ల తర్వాత సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీపై బీసీసీఐ పునరాలోచన చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.శ్రేయస్ అయ్యర్ బ్యాటర్‌గానే కాకుండా.. విజయవంతమైన కెప్టెన్‌గా సత్తా చాటాడు. 2020లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్‌కు నడిపించిన అతను, 2024లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు కప్ గెలిపించాడు. ప్రస్తుతం పంజాబ్ జట్టును అగ్రస్థానంలో నిలుపుతున్నాడు. హార్దిక్ పాండ్యా, శుభ్‌మన్ గిల్ వంటి ఇతర ఆటగాళ్ల కూడా తడబడుతుండటంతో భారత తదుపరి కెప్టెన్సీ బాధ్యతలు అందుకునే అవకాశం శ్రేయస్ అయ్యర్‌కు ఎక్కువగా ఉంది. సూర్య బ్యాటింగ్ ఫామ్ అందుకోకపోతే.. అయ్యర్ భారత టీ20 జట్టు పగ్గాలు అందుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### బంతితో రాణించడం

## మినహా మరే సమాధానం లేదు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. జట్టులో స్టార్ క్రికెటర్లకు కొదవ లేకున్నా విజయాలు మాత్రం దక్కడం లేదు. వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ముంబై ఓటమిపాలైంది. పంజాబ్ కింగ్స్‌తో ఓటమి అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. అసలేం మాట్లాడాలో కూడా అర్థం కావడం లేదని, చెప్పడానికి కూడా ఏమి లేదన్నాడు.అలా హార్దిక్ పాండ్యా ఎందుకు అన్నాడో మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు. బౌలర్ల పేలవ ప్రదర్శన నేపథ్యంలోనే హార్దిక్ ఈ వ్యాఖ్యలు చేశాడని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు.'పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా చెప్పడానికి ఏం లేదన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే అతని దగ్గర ఎలాంటి సమాధానాలు లేవు. గత మ్యాచ్‌లో కొన్ని ఓవర్లలో 20 పరుగుల కంటే ఎక్కువ సమర్పించుకున్నామని హార్దిక్ తెలిపాడు. అయితే ప్రస్తుత ఫార్మాట్‌కు ఈ మాటలు ఏ మాత్రమ అమోదయోగ్యం కాదు. ఈ రోజుల్లో 190 పరుగులు చాలా తక్కువ. పంజాబ్‌పై 190ం లక్ష్యం నమోదు చేసిన ముంబై.. 20 పరుగులు తక్కువగా చేసింది.ఇది స్లో పిచ్ అని, 240 పరుగులు చేయడం కష్టమని హెడ్ కోచ్ జయవర్ధనే అభిప్రాయపడ్డాడు. అయితే ఈ పిచ్‌పై 240 చేయకున్నా.. 220-230 పరుగులు చేయవచ్చు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## లీగల్ వివాదాల్లో దృశ్యం-3 ఆలస్యం కానున్న విడుదల

మలయాళ వెండితెరపై సంచలనం సృష్టించిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో మోహన్ లాల్ హీరోగా వచ్చిన ఈ సిరీస్ సంచలనాలు సృష్టించింది. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడవ భాగం 'దృశ్యం 3' కోసం ప్రేక్షకులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చట్టపరమైన చిక్కుల్లో పడటం ఇప్పుడు కేరళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాను నిర్మిస్తున్న ఆశీర్వాద్ సినిమాస్ సంస్థ గతంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్‌తో కుదుర్చుకున్న డిజిటల్ డీల్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెజాన్ ప్రైమ్ సంస్థ ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు, డిజిటల్ సంస్థకు అనుకూలంగా కీలక తీర్పునిచ్చింది. మే 15వ తేదీ వరకు 'దృశ్యం 3' సినిమాకు సంబంధించి ఎలాంటి కొత్త డీల్స్ క్షి లేదా ఇతర డిజిటల్ హక్కులు కుదుర్చుకోకూడదని నిర్మాతలకు స్టే ఆర్డర్ జారీ చేసింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర యూనిట్ డైలమాలో పడింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మే 21న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిన నేపథ్యంలో సమస్య త్వరగా కొలిక్కి రాకపోతే మే 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అటు మోహన్ లాల్ అభిమానులు మాత్రం ఈ వివాదం త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నారు.

## సితార పిక్చర్స్‌లో నితిన్

యంగ్ హీరో నితిన్ వరుస ఫ్లాపులతో బాగా వెనుకబడిపోయాడు. బీష్మ తర్వాత సరైన హిట్ లేక సతమతమవుతున్నాడు. దాంతో లాంగ్ గ్యాప్ తీసుకున్న నితిన్ మరొక సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం ద్వారా సోము, నర్రి అనే ఇద్దరు డెబ్యూ డైరెక్టర్లు టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నారు. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న ఈ సినిమా గురించి తాజాగా ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త చిత్రం మే 4వ తేదీన లాంఛనంగా ప్రారంభించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా మే 6వ తేదీ నుంచే రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెట్టాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.



## కార్తీతో బోయపాటి మూవీ

టాలీవుడ్‌లో 'మాస్ సినిమాల చిరునామా'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోయపాటి శ్రీను, స్క్రీన్ మీద హీరోని ఎంత పవర్‌ఫుల్‌గా చూపించవచ్చో, విలన్‌ను ఎంత భయంకరంగా సృష్టించవచ్చో.. బోయపాటి సినిమాలను చూస్తే అర్థమవుతుంది. కేవలం ఫైట్లు, రక్తం మాత్రమే కాకుండా, ప్రేక్షకుడి నరాల్లో రక్తం ఉడికేలా చేసే హై-వోల్టేజ్ ఎలివేషన్లు ఆయన సొంతం. ఒక సాధారణ కథను కూడా తనదైన మేకింగ్ స్టైల్‌తో వెండితెరపై ఒక విజువల్ వండర్‌గా మార్చడంలో ఆయన దిట్ట. మొదటి సినిమా నుండి మొన్నటి 'అఖండ-2' వరకు ఆయన ఎంచుకునే యాక్షన్ సీక్వెన్స్, డైలాగ్ డెలివరీలో ఒక ప్రత్యేకమైన 'బోయపాటి మార్క్' స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, అఖండ-2 తర్వాత ఆయన ఎవరితో జతకట్టబోతున్నారనే విషయంపై గత కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మొదట ఐకాన్ స్టార్



అల్లు అర్జున్‌తో సరైనోడు-2 సినిమా ఉంటుందని ప్రచారం జరిగినప్పటికీ, వివిధ కారణాల వల్ల అది పట్టాలెక్క లేదు. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలతో సినిమా ఉంటుందని వార్తలు వచ్చినా, అవి కేవలం పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ పేరు తెరపైకి రావడంతో సినీ ప్రియుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న హీరో కార్తీ కి మాస్ యాక్షన్ సినిమాలంటే మక్కువ ఎక్కువే. మరోవైపు బోయపాటి శ్రీను తనదైన శైలిలో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట. వీరిద్దరి కలయికలో సినిమా వస్తుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో 'టాక్ ఆఫ్ ది టౌన్'గా మారింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434